# అల్లరి
ALLARI



## చెప్పుకోండి



- ఆకాశంలో చెట్టు.. చెట్టు నిండా పూలు.. ఎంత కొట్టినా రాలవు?
  **- నక్షత్రాలు**

- చూస్తే సురాలోకం.. పడితే నీటి కుండ.. పగిలితే పచ్చ బంగారం?
  **- తాటిపండు**

## పెద్దల మాట



అభ్యాసం సృజనాత్మకతను ఇస్తుంది. సృజనాత్మకత ఆలోచనకు దారితీస్తుంది. ఆలోచన జ్ఞానాన్ని అందిస్తుంది. జ్ఞానం.. మిమ్మల్ని గొప్పగా చేస్తుంది.

**- ఏపీజే అబ్దుల్ కలాం.**

## టంగ్ ట్విస్టర్స్

If you must cross a course cross cow across a crowded cow crossing, cross the cross coarse cow across the crowded cow crossing carefully.

## తేడాలు కనిపెట్టండి





## రంగులేయండి

**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

# పాడు మొఖం

బెంగాలీ కథ

**... పత్తిపాక మోహన్**

**ఇది గూడ** గోపాల్ ఖండ్ కతనేనుల్లా! ఒక యాడాది కృష్ణచంద్ర పుట్టిన్రోజు దూందాంగ జేశిండ్లు. గానా బజానా లన్నీ అయిపోయెటాల్లకు మాలెస్క పొద్దుగూకింది. దాంతోని అచ్చినోళ్లందరూ దర్బార్లనే నపరో తాన పండుకున్నరు. గోపాల్ ఖండ్.. రాజు పక్క అర్రల పన్నడు. పొద్దుగాల లేసుడుతోనే.. అవుతలికి అచ్చిండు గోపాల్. అంతట్లకే రాజు సుత నిద్రలేశి అచ్చిండు. ఇద్దరు నడుసుకుంట తోటలకు వోయచ్చిండ్లు. అంతట్లకే.. రాజుకు గడ్డం జేసే సేవకుడు అచ్చి.. రాజుకు గడ్డం జేయవట్టిండు. ఆడుగూడ రాత్రంత నిద్రవో కుంట ఉన్నడు గదా? నిద్రమత్తులుండి.. రాజుకు కత్తి గోసుకపోయి శెంపల మీద నెత్తరు గారవట్టింది. గది జూశిన సేవకుని పాణాలు పోయినంత పనైంది. తప్పిచ్చుకోనీకి.. ''అయ్యా! మీరు పొద్దుగాల లేవంగనే ఏ దరిద్రపు మొకం జూశిండ్లో! ఎన్నడు గాంది గియ్యాల గిట్లయ్యింది.. నా తప్పేంలేదు బాంచెన్!'' అంట అన్నడు. రాజు సుత నువ్వద్దనే అనుకొని.. ''పొద్దుపొద్దుగాల గోపాల్ ఖండ్ మొకం జూశిన. గందుకే గిట్ల య్యింది!'' అంట కోపంతోని.. గోపాల్ కండ్లు పీకెయ్యమంట హుకుమిచ్చిండు. గీ ముచ్చట దెల్శిన గోపాల్.. ''అయ్యా! నా మొకం జూశినందుకే మీకు శెంపమీద గాటువడ్డది. నేను ఏ పాడు మొకం జూశిన్నో.. నా కండ్లే వోతున్నయి!'' అంట మొత్తుకున్నడు. ఎంటనే రాజుకు ముచ్చట సమజైంది. గోపాల్ పొద్దుగాల జూశింది తన మొకమేనాయె. 'అయ్యో!' అనుకుంట హుకుం వాపస్ దీసుకున్నడు.



## కనుక్కోండి





**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

## మీకు తెలుసా?

మగవాళ్లు మీసాలు పెంచడం ఒక ఫ్యాషన్. కొందరు గౌరవం కోసం, నలుగురిలో ప్రత్యేకంగా కనిపించడం కోసం మీసాలు పెంచితే.. మరికొందరు వాటిని మెలితిప్పుతూ వీరత్వానికి సూచనగా భావిస్తారు. అయితే, ఇలా మెలితిప్పిన మీసాలు మనుషుల్లోనే కాదు.. ఇంకాటెర్న్ అనే పక్షికీ ఉంటాయి. ఇవి దక్షిణ అమెరికాలో ఎక్కువగా కనిపిస్తాయి.

## పద్యం - భావం



**రూపించి పలికి బొంకకు**
**ప్రాపగు చుట్టంబు నెగ్గు పలుకకు మదిలోఁ**
**గోపించురాజు గొల్వకు**
**పాపపు దేశంబు సొరకు, పదిలము సుమతీ!**

**తాత్పర్యం :** రూఢి చేసి మాట్లాడిన తరువాత.. అబద్ధాలు చెప్పకూడదు. సహాయంగా ఉండే బంధువులను నిందించవద్దు. కోప స్వభావం కలిగిన రాజును సేవించరాదు. పాపాత్ములుండే దేశంలో నివసించవద్దు. ఇవి తగని పనులు కాబట్టి.. ఈ విషయాలల్లో జాగ్రత్త అవసరం.